ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
బుధవారం, సెప్టెంబర్, 02,2026
పేజీలు : 8

## విద్యార్థుల సంక్షేమమే తొలి ప్రాధాన్యం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్,సెప్టెంబర్ 1: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం,పరిశుభ్రమైన వాతావరణం,మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కోడప ప్రకాష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి వసతులను పరిశీలించారు.వంటగదిని తనిఖీ చేసిన సర్పంచ్ విద్యార్థులకు అందించిన అల్పాహారాన్ని స్వయంగా పరిశీలించారు. వంటశాల, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బందికి సూచించారు. తాగునీరు,ఇతర మౌలిక వసతుల పై వివరాలు తెలుసుకున్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### ఉప్పల్ బాలు ల నాగం వర్షిత్ రెడ్డి పనులు . మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభివృద్ధిని గుర్తించలేక విధ్వంసాలు సృష్టిస్తున్నారు. .

### నల్గొండలో ప్రశాంతమైన వాతావరణంలో బిజెపి ఘర్షణలు లేపే ప్రయత్నం చేస్తుంది: ఎమ్మెల్సీ శంకర్ నాయక్

నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా దర్బార్ ) నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి నివాసంపై బీజేపీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ మంగళవారం నల్గొండలోని మంత్రి వివాహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పడుతున్న విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, దాడులకు సంస్కృతి ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవసరం లేదని అన్నారు. బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిల్లర నాయకుడని బిజెపిలో విలువలు కలిగిన నాయకులు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇలాంటి చిల్లర కాని వలన ఆ పార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని బిజెపికి సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వచ్చి దాడి చేస్తే మేము ఊరుకుంటామా అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కచ్చితంగా వర్షిత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇక్కడ బిజెపి–బీఆర్ఎస్ ఒక్కటే అని ఈ అంశం చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి శ్రేణులను తీవ్రంగా హెచ్చరించారు. మంత్రి ఇంటిపై దాడి చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి కార్యాలయంలో దాక్కుంటున్నాడని దమ్ముంటే బయటికి రావాలని సవాల్ చేశారు. మంత్రి ఇంటిపై దాడి చేసి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకుంటామా ప్రతిదాడి తీవ్రంగా ఉంటుందన్నారు మేము ఎప్పుడైనా విలువలకు కట్టుబడి నిరసనలు తెలిపామన్నారు. నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది కానీ ఈ విధంగా కాదు అని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి చిల్లర గాడు

వర్షిత్ అన్నారు. అతని తల్లిపై దాడి చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తూ బద్నాం చేస్తున్నారని అన్నారు. చిల్లర పనులు చేస్తూ ఎప్పుడు సోషల్ మీడియాలో, పత్రికలలో రావాలని హల్చల్ చేస్తూ, విలువలు మర్చి టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. మమ్మల్ని ఎవరైనా రెచ్చగొడితే ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు. నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పరామర్శల పేరుతో నల్లగొండకు వస్తే నల్లగొండ పొలిమేర నుంచి అడ్డుకొని తరిమి కొడతాం అన్నారు.ప్రశాంతంగా ఉన్న నల్లగొండను రాజకీయ లబ్ధి కోసం కోసం రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా సహనాన్ని చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. బీజేపీ వారిని ఎక్కడ తిరగకుండా చేస్తాం అని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, సమద్, ఇబ్రహీం, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, పలువురు కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

# అధికారులతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజా దర్బార్ ): గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావ రణంలో విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. డివిజన్, మండల స్థాయిలోనూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వహకులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేయాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖ అధికారులతో నిర్వాహకులు సేఫ్టీ సర్టిఫికేషన్ తీసుకునేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలోనూ కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి నది అగ్రహారం వెళ్లే దారిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

జిల్లాలో బీచుపల్లి, నది అగ్రహారంలోనీ కృష్ణానది వద్ద పెద్ద సంఖ్యలో నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో అక్కడ ముఖ్యమైన రోజుల్లో క్రేన్సుతో పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. లైటింగ్, భారీ కేడ్స్ కూడా అవసరమని, ప్రధాన రహదారుల్లో గతుకులు లేకుండా మరమ్మత్తులు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజుల్లో నిర్దేశిత సమయాల్లో మద్యం దుకాణాలను మూసివేయడం అవసరమని, ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీస్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత మైక్ శబ్దాలు ఉండరాదని, ముఖ్యంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో డీజే సౌండ్స్ లేకుండా చూడాలన్నారు. శానిటేషన్, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు, తదితర అన్ని విషయాల్లో సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి జిల్లాలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామన్నారు.



# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి మానవీయ కోణంలో సేవలు అందించాలి

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -01 జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ జిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె స్వాగతం పలికి.. పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు. ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్ర స్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించి తనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహకారం, అంబేద్కర్ ఓవర్సీస్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ మహేశ్ బి గితె మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వివరాలు వెల్లడించారు. ఎస్ డీ ఎఫ్ కింద ఎస్సీలకు 169 పనులు అంచనా వ్యయం రూ. 4 కోట్ల 29 లక్షలు, ఎస్టీ లకు 38 పనులు అంచనా వ్యయం రూ. 89 లక్షలతో పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 32 అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని పోలీస్ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో ఎస్సీ 09 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 337 మంది బాలురు, 80




బాలికలు, మూడు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 106 మంది బాలురు, 179 మంది బాలికలు చదువుతున్నారని తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో 97మంది అభ్యర్థులు ఉన్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.1540, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.2100 డైట్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే కాస్మొటిక్ చార్జీలు దాదాపు మూడు ఇంతలు పెంచిందని వెల్లడించారు. ఎస్టీ ఆశ్రమ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో కలిపి 85 బాలురు, 63 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ లో స్కూల్, కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో కలిపి 3527 మంది ఎస్సీ విద్యార్థులు, 245 మంది ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఎస్టీ ఆశ్రమ పాఠశాలల్లో 85 మంది, పోస్ట్ మెట్రిక్ విద్యాలయంలో 63మంది, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో 63 మంది ఎస్సీలు, 2081 మంది ఎస్టీలు చదువుతున్నారని వివరించారు. 90 శాతం సబ్సిడీ పై 89 ఈవీ టూ వీలర్లు, 70శాతం సబ్సిడీ పై త్రీ వీలర్లు 46, 100 శాతం సబ్సిడీ పై 10 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, 80శాతం సబ్సిడీ పై ఒక్కొకరికి 2 గేదెలు 49 యూనిట్లు అందించే ప్రక్రియ కొనసాగుతున్నదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న వెల్లడించారు. ఎస్టీ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 61 మందికి రూ.17,82,000, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ 871 మందికి రూ. రెండు కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ కింద జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు 2,315 మంది ఎస్సీలు, 436 మంది ఎస్టీలకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టీ ప్రైడ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీలకు 233 యూనిట్లకు రూ.6 కోట్ల 90 లక్షలు, ఎస్టీలకు 76 యూనిట్లకు రూ.2కోట్ల 66 లక్షలు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కులాంతర వివాహాలు చేసుకున్న 44 మంది జంటలకు 2,50,000 వేల చొప్పున రూ. 1,10,00,000 బడ్జెట్ మంజూరు అయిందని తెలిపారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లు 5 నిర్మాణాలు రూ 2 కోట్ల 25 లక్షలతో పనులు చేపట్టామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట లో జరుగు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కు మీూ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజాధర్బర్ బచ్చన్నపేట శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో లిత్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ ఆధ్వర్యంలోలి బచ్చన్నపేట గ్రామం ఆలేర్ రోడ్డు గాంధీ ఎదురుగా, హనుమాన్ టెంపుల్ గల్లీ, శ్రీ త్రైత అమృత డయాగ్నోస్టిక్స్ సెంటర్ సెప్టెంబర్ 4 వ తేదీ న ప్రారంభమై రెండు ప్రాంతాల్లో జరుగు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు , తదుపరి సెప్టెంబర్ 11 వ తేదీన శుక్రవారం రోజున ఊరు ఎరిగింపు కార్యక్రమం తో ముగుస్తుంది అని జనగామ కమిటీ సభ్యులు కొన్నే వెంకటేష్, ఉపేందర్ తెలుపుతూ బచ్చన్నపేట పురవిధుల నుండి శ్రీకృష్ణ సేవలో అంగరంగ వైభావంగా జరుగు ఈ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లిత్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే వెంకటేష్, కొన్నే ఉపేందర్లి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్దే సిద్ధిలింగం, ఇర్రి రమణా రెడ్డి, బండ బాబు యాదగిరి రెడ్డి, మామిడాల రాజు, యాకుబ్ పాషా,ఊళ్లేంగుల సందీప్,ఎదునూరి



వీరన్న,గులాం బాయ్, రావెల రవి,రామకృష్ణ, పోకల జమున, ప్రేమలతారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రెడ్డిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము అమలు చేయాలి 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## జిల్లా రెడ్డి సంగం అధ్యక్షుడు గుండారపు కృష్ణా రెడ్డి




గంభీరావుపేట, (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెడ్డి లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. పట్టణ రెడ్డి సంఘం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసుకున్న రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు హాజరైనారు. అనంతరం ఆయా గ్రామాల రెడ్డి సంఘ అధ్యక్షులు, సభ్యులతో కలిసి రెడ్ల నిరసన దీక్ష పోస్టరును ఆవిష్కరించి వారు మాట్లాడారు. రెడ్ల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తమను విస్మరిస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రాష్ట్రములో అన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రెడ్డి కార్పోరేషన్ ఇప్పటికి ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. జుబొా అన్ని విభాగాలలో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చూపాలన్నారు. బాధిత రైతు కుటుంబాలకు ఆర్థిక అండగా నిలువనున్న రైతు బీమా పథకం ను ప్రభుత్వం కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. రెడ్ల సమస్యలన్నీ పరిష్కారం చేస్తూ అసెంబ్లీలో 7 వ తేదీన ప్రకటన చేసి ఇచ్చిన మాట నెరవేర్చుకోవాలన్నారు. లేని యెడల 8వ తేదీన ఇందిరా పార్క్ వద్ద భారీ సంఖ్యలో రెడ్ల నిరసన దీక్ష చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు చేస్తామన్నారు. అనంతరం జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డిని ఆయా గ్రామాల అధ్యక్షులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రెడ్డి సంఘ అధ్యక్షుడు గడ్డమీది ప్రసాద్ రెడ్డి, జిల్లా సభ్యులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, సభ్యులు కామిడి సంజీవ రెడ్డి, దేవరెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కిష్టా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అప్పారెడ్డిపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి.. ఎన్నో పర్యాయాలు ఆర్టీసీ వారిని కలిసిన స్పందించడం లేదని సర్పంచ్ ఆవేదన...



మాడ్గుల సెప్టెంబర్1( ప్రజా దర్బార్) రోడ్డు సౌకర్యం లేనప్పుడు అప్పారెడ్డిపల్లి మీదుగా మాల్, ఆమనగల్, హైదరాబాద్, దేవరకొండకు బస్సులు నడిచేవని బీటీ రోడ్లు అయిన తర్వాత బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కి గ్రామ సర్పంచ్ కాస సత్యనారాయణ గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.కల్వకుర్తి డిపో మేనేజర్ తో ఆయన మాట్లాడుతూ బస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. మాడుగులలో ఆర్టీసీ వారి కోసం రెండు కోట్ల రూపాయల విలువైన భూమిని ఇస్తే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించకపోతే ఎట్లా అని ఆయన అనడంతో త్వరలోనే బస్సు నడిపిస్తానని హామీ ఇవ్వడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడతల రజిత యాదయ్య గౌడ్, వార్డు సభ్యులు కాసోజు విష్ణువర్ధన చారి, గ్రామ వాటర్ షెడ్ మాజీ ప్రధాన కార్యదర్శి ముకురోజు శ్రీనివాసచారి, మాడ్గుల మండల విలేకరుల సంఘం నాయకులు వనం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ మున్సిపాలిటీలో సర్ ఎన్నికల ప్రక్రియ కార్యక్రమంలో నోటీసులు వచ్చిన వారికి. నోటీసులో వివరణ ఇస్తున్న ఓటర్లు



ఆమనగల్ సెప్టెంబర్ 1 ప్రజాదర్బార్. ఆమనగల్ మున్సిపాలిటీలో సర్ ఎన్నికల ప్రక్రియ ఓటర్ లిస్టు తుది జాబితా వచ్చిన నేపథ్యంలో 2002. ప్రకారం తల్లిదండ్రుల ఓటరు నమోదు పైన కూతురు కుమారులు వారి యొక్క ఓటు జాబితా ఆధారంగా ఓటర్ నమోదు చేయడం జరిగినది కానీ గతంలో ఉన్నటువంటి పేర్లకు ఇప్పుడున్నటువంటి పేర్లకు వ్యత్యాసం ఉన్న ప్రతి ఓటర్కు నోటీస్ ఇవ్వడం జరిగినదని ఆ నోటీసు ప్రక్రియ ఓటర్ నమోదు నాడే సంబంధిత అధికారులు చూసి సరిచేసి ఓటరు నామాలు చేయాలి కానీ సంబంధిత అధికారులకు ఎన్నికల అధికారులు సరైన అవగాహన కల్పించకుండా అలాగే ఓటర్ జాబితాకు పంపడం జరిగినది కానీ ఒక అక్షరమైనను తప్పులున్న ఓటర్లకు ఆమనగల్ పట్టణంలో16 వేల, జనాభాకు 4000 నోటిస్లో ఎన్నికల సంఘం నుంచి రావడంతో నోటీసుదారులువారుఅవసరమైనటువంటి జిరాక్స్ కాపీలు ఆధారు పాన్ కార్డు ఎస్ఎస్సి మెమో జిరాక్సు సంబంధిత వివోలకు అందజేయడం జరుగుతున్నది సరైన పద్ధతిలో ఇప్పుడైనా బిఎల్వోలు తీసుకొని ఓటర్ల జాబితా నుండిఓటర్నుతొలగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశాలు ఉన్నందున కచ్చితంగా ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారంగా ఓటు కచ్చితంగా కాబట్టి ఖచ్చితంగా సంబంధిత అధికారులు చర్య తీసుకుని ఓటర్లను ఓటర్ లిస్టు నమోదు చేయాలని ఆమనగలు పట్టణ ప్రజలు యువకులు మేధావులు ఎన్నికల అధికారులను కోరుతున్నారు

# మహేశ్వరం ను ఫ్యూచర్ సిటీ లో చేర్చాలని రిలే నిరాహార దీక్ష



ప్రజాదర్బార్. సెప్టెంబర్ 1. కందుకూర్. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఫ్యూచర్. సిటీ జోన్లో మహేశ్వరం మండలంను విలీనం చేయాలని ఫీచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల రెవిన్యూ కేంద్రం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించారు ఈ విలే నిరాహార అన్ని వర్గాల మహేశ్వరం మండల ప్రజలు మద్దతు పలికారు ఫ్యూచర్ సిటీ. జేఏసీ అధ్యక్షులు. వి రఘుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండలంను ఫ్యూచర్ సిటీ జోన్లో విలీనం చేయాలని అన్ని వర్గాల ప్రజలు నాయకులు కోరుకుంటూ రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు వెంటనే విలీన ప్రక్రియ మహేశ్వరం మండలంను ఫ్యూచర్. సీటీ జోన్లో విలీన ప్రక్రియ ప్రారంభించాలని తగు నాయకులకు అధికారులకు ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీజేఏసీ అధ్యక్షులు. వి రఘుపతి గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాలలో స్నానపు గదులు,మరుగు దొడ్ల నిర్మాణానికి భూమిపూజ

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబర్ 1: జైనూర్ మండలంలోని పానపటార్ గ్రామపంచాయతి పరిధిలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం స్నానపు గదులు,మరుగుదొడ్ల నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం డిఏ జుగా పథకం కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.స్థానిక సర్పంచ్ ఆత్రం తులసితో పాటు పాఠశాల విద్యా కమిటి చైర్మన్ ఆత్రం లక్ష్మణ్ రావు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం,మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆత్రం భీమ్ రావు, గ్రామస్థులు ఆత్రం జగన్నాథ్,భీమ్ రావు, సామాజిక కార్యకర్త ఆత్రం శంకర్ కొలాం,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం

## - ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపీఎస్ - గణేష్ నవరాత్రులను భక్త క్రిందలతో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచన - వినాయక చవితిని పురస్కరించుకొని మండప నిర్వాహకులతో ముందస్తు సమావేశం.





ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్1 తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా గణపతి మండప నిర్వహ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో, స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో మంగళవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు యంత్రాంగం స్థానిక పట్టణంలోని తానిషా గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ముందుగా వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి స్తోత్రాన్ని పటిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీలు సభ్యులకు పలు సూచనలు చేశారు. సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడుతూ, దానిని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ గణపతి విగ్రహాల ఏర్పాటు అనే పండుగ, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని, జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, మండప నిర్వహణ కమిటీ సభ్యులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. త్వరలో ఆన్లైన్లో వచ్చే లింకు ద్వారా ప్రతి ఒక్క గణపతి మండపం రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసుకోవాలని, దీని ద్వారా గణపతి నవరాత్రి ఉత్సవాలలో చేయవలసిన బందోబస్తు, కేటాయించవలసిన పోలీసు సిబ్బంది నిమర్జనం ఏర్పాట్లకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలో సాధ్యమైనంతవరకు ఒకే గణపతి మండపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజేయాలన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక కమిటీ సభ్యులు దాదాపు 1000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జండారి అనూష, స్థానిక కౌన్సిలర్లు, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బీడీ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి శ్రావణ్, సిహెచ్ రమేష్, కే నరేష్, ఎం ప్రసాద్, డి గురుస్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి,ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు సిబ్బంది, హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమన్లు, నూతన అధ్యక్షుడు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న రెడ్‌క్రాస్ జిల్లా శాఖల ఎన్నికలు



హైదరాబాద్ 01, సెప్టెంబర్ 2026: తెలంగాణలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) జిల్లా శాఖల నిర్వహణ కమిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని 30 జిల్లా శాఖలకు ఒకేసారి అక్టోబర్ 4న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని 30 జిల్లా శాఖల నిర్వహణ కమిటీల పదవీకాలం పూర్తికావడంతో ప్రస్తుతం అవి ఖాళీగా ఉన్నాయి. ఆయా శాఖల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించేందుకు అదనపు కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. సంబంధిత జిల్లా శాఖ అధ్యక్షులైన కలెక్టర్ల పర్యవేక్షణలో ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. రెడ్‌క్రాస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మే నుంచి ఆగస్టు వరకు నిర్వహించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 66 వేల మందికి పైగా కొత్త సభ్యులు చేరారు. దీంతో తెలంగాణ రాష్ట్ర శాఖ మొత్తం సభ్యత్వం 1.13 లక్షలు దాటింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఛైర్మన్ శ్రీ ఎం. దానకిశోర్ అధ్యక్షతన మాజీ జిల్లా శాఖల కార్యవర్గ సభ్యులతో మంగళవారం సెక్రటేరియట్ లో సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్, మార్గదర్శకాలు, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ఐఆర్‌ఎస్ ఛైర్మన్ కార్యవర్గ సభ్యులతో చర్చించారు. మాజీ కార్యవర్గ సభ్యులు చేసిన పలు సూచనలను ఐఆర్‌ఎస్ ఛైర్మన్ శ్రీ దానకిశోర్ పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో తగిన సూచనలను అమలు చేయడానికి అంగీకరించారు. ఎన్నికల మార్గదర్శకాలు, షెడ్యూల్‌తో పాటు ఓటర్ల జాబితాలను మరో రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్లకు పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ, సీఈఓ ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు పాల్గొన్నారు.

# శిరీషకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం

సిర్పూర్ యు ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబర్ 1:తుక్కుగూడలో దారుణ హత్యకు గురైన ఆదివాసీ నర్సు ఊకే శిరీష ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ కేబీ జిల్లా అధ్యక్షుడు సెడ్మాకి భగవంత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడబిడ్డ తన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉద్యోగం చేసుకుంటూ వెళ్లి చివరకు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు అగ్రవర్ణాల బిడ్డలకు ఒక న్యాయం.. ఆదివాసీ బిడ్డలకు మరో న్యాయమా? శిరీష కూడా ఒక కుటుంబానికి బిడ్డే. ఆమెకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహించాలి? ఆదివాసీ మహిళల ప్రాణాలకు కూడా అదే విలువ ఉంది. శిరీష కుటుంబం కన్నీటికి న్యాయం జరిగే వరకు నేను వ్యక్తిగతంగా కూడా వారి కుటుంబానికి అండగా నిలబడతా" అని సెడ్మాకి భగవంత్ రావు స్పష్టం చేశారు శిరీషపై జరిగిన దాడి ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని, ప్రధాన నిందితుడితో పాటు ఘటనతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరి పాత్రను వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు తలొగ్గకుండా దర్యాప్తు చేపట్టి దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి బాధిత కుటుంబానికి సత్వర న్యాయం అందించాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబరు 1: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జైనూర్ మండల నూతన ఎంపిడివో కృష్ణవేణి అధికారులను,ప్రజా ప్రతినిధులను ఆదేశించారు.మంగళవారం మండలంలోని భూసిమెట్ట గ్రామపంచాయతిని ఆమె సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.సర్పంచ్ ఆత్రం సింధు నగేష్‌తో కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని ఎంపిడివో పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేల లబ్దిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. గ్రామంలో పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలతో పాటు గతంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్దిదారులకు పాత ఇంటి గోడలపై స్లాబ్ నిర్మాణం చేపట్టేందుకు ఇందిరమ్మ పథకం కింద నిధులు మంజూరయ్యేల చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యపై ప్రత్యేక దృష్టిఅనంతరం గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎంపిడివో విద్యార్థుల హాజరు,విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని,చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని ఆమె సూచించారు. గ్రామస్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు

# చర్ల ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్..



చర్ల, సెప్టెంబర్ 01 ప్రజాదర్బార్ చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్ర మాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సందర్శించి,ఆశా ఆరోగ్య కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ వారం పోషకాహార లోపం పై ప్రజలలో విస్తృ తంగా అవగాహన కల్పించాలని సూచించారు. శరీరానికి అవసరమైన విటమిన్లు,మినరల్స్, ప్రోటీన్లు తదితర పోషకాలు ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు,ఇతర సమతుల్య ఆహార పదార్థాల ద్వారా లభిస్తాయని ప్రజలకు వివరించాలని చెప్పారు. మాంసాహారాన్ని అధి కంగా తీసుకోవడం కంటే సమతుల్య ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుం దని,అధికంగా మాంసాహారం తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో కొన్ని అనారోగ్య సమస్యల ప్రమా దం పెరిగే అవకాశం ఉందని ప్రజలకు అవగాహ న కల్పించాలని సూచించారు.నేత్రదాన పక్షోత్స వాలు ఆగస్టు 20 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరుగుతున్నందున,నేత్రదానం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా పలువు రికి చూపును అందించే అవకాశం ఉంటుందని, ప్రజలు స్వచ్ఛం దంగా నేత్రదానానికి ముందుకు వచ్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు.జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ టీబీ ఎవరికైనా వచ్చే అవకాశం ఉన్న వ్యాధి అని తెలిపా రు.రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీబీ పరీక్షలు చేయించుకో వా లని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యక ర్తలకు సూచించారు.ప్రభుత్వం టీబీ రోగులకు అవస రమైన మందులను ఉచితంగా అందిస్తోందని,వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వాడితే టీబీని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపా రు.డిప్యూటీ డీఎంహెచ్ఓ మరియు డీఐఓ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ నెల ఆశా సమావే శంలో వ్యాధి నిరోధక టీకాలు ముఖ్యమైన అంశంగా తీసుకోవాలని సూచించారు.ప్రతి చిన్నారికి జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమం ప్రకారం అన్ని టీకాలను సమయానికి వేయించాలని,ఒక్క టీకా కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలి పారు.వ్యాధి నిరోధక టీకాల ద్వారా పోలి యో వంటి తీవ్రమైన వ్యాధులను నియం త్రించగ లిగామని, భవిష్యత్తులో కూడా టీకాల తో నివారించ గల వ్యాధుల నుంచి ప్రజలను రక్షించే దుకు జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఆశా ఆరోగ్య కార్య కర్త ప్రజల్లో టీకాలపై అవగాహన పెంచ డంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహ న కల్పించాల ని,ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా సూచించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే "ఫ్రైడే డ్రై డే" కార్య క్రమాన్ని క్రమం తప్పకుండా చేపట్టి,ఇళ్లలో మరియు పరిసరాల్లో నీరు నిల్వ ఉ ండకుండా చర్యలు తీసుకునేలా ప్రజలను చైతన్య పరచా లని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా

# నల్గొండ కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల నిరసన




నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా దర్బార్ ) సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీజీజేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొని "సీపీఎస్ రద్దు -- ఓపీఎస్ అమలు" చేయాలని నినదించారు. ఈ సందర్భంగా టీజీజేఏసీ నల్గొండ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి మాట్లాడుతూ, సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్ పెన్షన్ భద్రతకు ఇబ్బందికరంగా ఉందని, ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ సాధించే వరకు ఐక్యంగా పోరాటాలు ఉంటాయని తెలిపారు. టీజీజేఏసీ నల్గొండ జిల్లా కన్వీనర్ బి. యాదగిరి మాట్లాడుతూ, ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ హక్కు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉ ద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి భరోసా కల్పించే పెన్షన్ విధానం ప్రతి ఉద్యోగి హక్కు అని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, టీ ఎన్ జి వో స్ సెక్రటరీ జే. శేఖరెడ్డి, కృష్ణమూర్తి, సైదులు, కె. రాంబాబు, యాకుబ్ నాయక్,వెంకట్ రామ్ రెడ్డి,వాసుదేవ రావు, చేపూరి నర్సింహా చారి, డిఐ. రాజు, ఆకనూరి లక్ష్మయ్య, టి సైదులు, కె. మనోజ్ ప్రదీప్, రణదేవే భాస్కర్, కాశిం, అజీముద్దీన్, ధారావత్ సైదులు, గోవర్ధన్ రెడ్డి బైరబోయిన భిక్షం, అనుగుల భిక్షమయ్యా , ఉదయ్ , సత్యనారాయణ ,మహమూద్, రవినాయక్ సునీత, విజయశాంతి శంకర్రెడ్డి సుమన్ తదితర టీజీజేఏసీ నాయకులు, ఉ ద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సీపీఎస్ రద్దు చేయాలి -- ఓపీఎస్ అమలు చేయాలని,పాత పెన్షన్ సాధించే వరకు పోరాటం ఆగదని అన్నారు.మన పెన్షన్ -- మన హక్కు అంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ° ఓపీఎస్ అమలు చేసే వరకు ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని టీజీజేఏసీ నాయకులు తెలిపారు.

# నవంబర్ 17న సామూహిక సెలవుకు సన్నద్ధం కావాలి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 టప్రజా దర్బార్ సెప్టెంబర్ 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ఉ ద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చారని తెలంగా ణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర సహధ్యక్షులు విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస రెడ్డి, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ సీపీఎస్ అమలై 22 సంవత్సరాలు పూర్తయిన కూడా ఓపీఎస్ పునరుద్దరించక పోవడంతో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే తమ ఆకాంక్షను ఈ నిరసనల ద్వారా ప్రభుత్వానికి బలంగా తెలియజేశారు. అంతేకాకుండా గత ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సీపీఎస్ ఉ ద్యోగ, ఉపాధ్యాయులు హాజరై, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేశారని జిల్లా నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని అమలు చేయాలి రాష్ట్ర సహధ్యక్షులు విష్ణు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 'సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ' హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 17న సామూహిక సెలవుకు సిద్ధం కావాలికాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన నవంబర్ 17వ తేదీని 'మేనిఫెస్టో డే'గా పాటిస్తూ, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉ పాధ్యాయులు సామూహిక సెలవు (మాస్ కాసుఅల్ లీవ్ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే సిద్ధం కావాలని యూనియన్ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని వారు కోరారు. నవంబర్ 17న సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యతను, పాత పెన్షన్‌పై ఉన్న బలమైన ఆకాంక్షను తెలియజేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర సహధ్యక్షులు విష్ణుజిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కుమార్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చన్న, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి లక్ష్మి నారాయణ జిల్లా సభ్యులు కొండాపురం ప్రతాప్, గట్టు మండల ప్రెసిడెంట్ రాజు సాగర్,గద్వాల్ మండల ఉపాధ్యాక్షులు తిమ్మన్నతెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ పాత పెన్షనర్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.

# గిరిజనులపై దాడులను నివారించాలి

# గిరిజన మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## తుక్కుగూడ నర్సు శిరీష అత్యాచారం, హత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి- డీజీపీకి గోర్ సేన తెలంగాణ వినతి- జిల్లా ఎస్పీ ద్వారా వినతిపత్రం అందజేసిన రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాధావత్ రవీందర్ నాయక్

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) హైదరాబాద్, సెప్టెంబర్ 01.2026తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు, ముఖ్యంగా గిరిజన మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు, నేరాలను అరికట్టేందుకు పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని గోర్ సేన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాధావత్ రవీందర్ నాయక్ కోరారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు జిల్లా ఎస్పీ ద్వారా రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం, పోలీసుశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గిరిజన మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠినంగా వ్యవహరించడంతో పాటు బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలవాలని కోరారు. తుక్కుగూడ ప్రాంతంలో నర్సు శిరీషపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలించి, నేరానికి పాల్పడిన నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసులో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసుశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. నర్సు శిరీష ఘటన కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషాదం మాత్రమే కాదని, మహిళల భద్రతపై సమాజంలో ఆందోళన కలిగించే ఘటనగా చూడాలని పేర్కొన్నారు. విధులు నిర్వహించే మహిళలు, ముఖ్యంగా గిరిజన మహిళలు, యువతులు భయాందోళనలకు గురికాకుండా భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందన్నారు.




**గిరిజన మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి**

గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గోర్ సేన నాయకులు కోరారు. గిరిజన గ్రామాల్లో మహిళలపై నేరాలు జరిగినప్పుడు ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేరాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేననే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉందన్నారు. అదేవిధంగా గిరిజనులపై దాడులు జరిగిన సందర్భాల్లో కేసుల నమోదు, దర్యాప్తు, నిందితుల అరెస్టు, బాధితులకు రక్షణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనులు నివసించే ప్రాంతాల్లో పోలీసు నిఘాను పెంచడంతో పాటు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం, పోలీసుశాఖ అండగా నిలవాలని రవీందర్ నాయక్ కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కేసును పర్యవేక్షించాలని,

నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డీజీపీని కోరారు. గిరిజనుల హక్కులు, మహిళల భద్రత విషయంలో గోర్ సేన తెలంగాణ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని రవీందర్ నాయక్ స్పష్టం చేశారు. గిరిజన మహిళలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. గిరిజనులపై దాడులు, మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి, తుక్కుగూడ నర్సు శిరీష హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గోర్ సేన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాధావత్ రవీందర్ నాయక్ డీజీపీకి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

## ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం....

సూర్యాపేట జిల్లా/ చిలుకూరు, సెప్టెంబర్ 01(ప్రజాదర్బార్) : మండలంలోని నారాయణపురం, పాలెఅన్నారం గ్రామాల్లో నూతనంగా ప్రతిష్టాపన చేయనున్న ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను మంగళవారం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది, ఈ నెల 4వ తేదీన జరిగే విగ్రహాల ప్రతిష్టాపనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని దేవాలయం కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సర్పంచ్ మండల జయమ్మ వెంకటేశ్వర్లు, చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిరసన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ తప్పిదాలను ఎండకడతాం : మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా దర్బార్ ) నల్లగొండజిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, వెయ్యి రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బిఆర్ఎస్ పార్టీ, ఇచ్చిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం నాయకులను, కార్యకర్తలను ప్రజలను చేయాలని కోరుతూ సెప్టెంబర్ రెండునా గడియారం సెంటర్లో మానవహారం 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన బాకీకార్డుల పంపకం నిర్వహించబడునని. మూడవ తేదీన మండల కేంద్రాల్లో రైతు సదస్సు నిర్వహించబడునని అనంతరం మిర్యాలగూడలో జరిగే కేటీఆర్ రైతు సదస్సుకు హాజరుకావాలని సెప్టెంబర్ 4వ తేదీన విద్యార్థులు మహిళలు దివ్యాశీగులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద వంటావార్పు నిర్వహించబడునని. సెప్టెంబర్ 5న ఎన్జీ కళాశాల నుండి గడియారం సెంటర్ వరకు యువత, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ జాబ్ క్యాలెండర్ కొరకు ర్యాలీ నిర్వహించబడనని, సెప్టెంబర్ ఆరవ తేదీన ఎన్జీ కాలేజీ నుండి నల్లగొండ నగరవీధులలో ఆటోలతో ర్యాలీ నిర్వహించబడునని, సెప్టెంబర్ 7వ తేదీ నల్గొండ తిప్పర్తి కనగల్ మాడుగపల్లిలో ప్రజావాణిలో వినతి పత్రాలు ఇస్తారని, సెప్టెంబర్ 8వ తేదీ నాడు మర్రిగూడ బైపాస్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 420 హామీల వినతి పత్రం అందజేసి అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి అన్ని కార్యక్రమాలు విజయవంతం అయ్యే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరారు. నాయకులు మాట్లాడుతూ ఈ నిరసన కోసం కాదని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి అమలుకు ఒత్తిడి చేయడమే లక్ష్యమని. ప్రజల కొరకు చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, బక్క పిచ్చయ్య, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీలు కరీంపాషా నారబోయిన బిక్షం మాజి జడ్పిటిసి తుమ్మల లింగ స్వామి, నగరపార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ నల్గొండ కనగాల తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, అయితగొని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి కార్పొరేటర్లు, మారగొని గణేష్ పెరిక యాదయ్య పేర్ల అశోక్ రత్నగిరి శ్రీనివాస్ కుందూరు ప్రవీణ్ రెడ్డి దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్ పల్లె రంజిత్, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, మిర్యాల యాదగిరి, తవిటి కృష్ణ పెటిక కరుణ్ జయరాజ్ బడుపుల శంకర్, కందుల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



# కలియుగ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం మనసు ప్రశాంతతకు నిలయం,

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1, ప్రజాదర్బార్,కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడబలయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ బలయ్య గౌడ్ దంపతుల కుమార్తె న్యాయవాది సాయి పూజగౌడ్ చేర్యాల సిద్దిపేట జిల్లా టీచర్ బురుగు సత్యనారాయణ పద్మ గౌడు ల ప్రథమ కుమారుడు రోహిత్ గౌడ్ తో వివాహము జరిగిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ బలయ్య గౌడ్ దంపతులు కుటుంబ సమేతంగా కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మన తెలుగు రాష్ట్రంలో ఉండడం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలని సమర్థవంతమైన పరిపాలన అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు అదేవిధంగా



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలు ఆంధ్ర తెలంగాణలో కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని తిరుమలను దర్శించుకోలేని ప్రతి పేదవాళ్లకు తెలుగు రాష్ట్రంలో ఉచిత దర్శనం ఉచిత భోజనం ఉచిత రవాణా సౌకర్యం కల్పించి కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకోలేని ప్రతి తెలుగు వాడికి దర్శనం పథకాన్ని సంక్షేమ పథకాల ఒడిలో చేర్చి ఆంధ్ర మరియు తెలంగాణ తెలుగు ప్రజలకు కలియుగ దైవం దర్శన అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన గూడ సాయి ప్రవీణ్ గౌడ్, టీచర్ భూరుగు సత్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి.

**- సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి- రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మద్దూరి పాండు-సర్పంచులు, ఉప సర్పంచులు, జర్నలిస్టులకు ఘన సన్మానం.**

షాబాద్ సెప్టెంబర్ 1 (ప్రజా దర్బార్): షాబాద్ మండల కేంద్రంలోనికురుమ సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మద్దూరి పాండు అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ఎం.ఎస్. గార్డెన్‌లో షాబాద్ మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన కురుమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కురుమ సమాజంలోని యువత విద్యతో పాటు ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతను ప్రోత్సహించడంలో సమాజ పెద్దలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ఐక్యంగా పనిచేసినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ఎన్నికైన కురుమ



సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను సన్మానించడం అభినందనీయమన్నారు. ఘన సన్మానం కార్యక్రమంలో సర్పంచులు గుత్తి చెన్నయ్య, కమలమ్మ చెన్నయ్య, శివలీల శ్రీనివాస్తో పాటు పలువురు ఉప సర్పంచులు, జర్నలిస్టులు పెద్దేటి నరేందర్, గవ్వల రాజేందర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాల్గొన్న వారు కురుమ సంఘం షాబాద్ మండల ఉపాధ్యక్షులు బండ కృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు మణయ్య, షాబాద్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం, బజరంగ్‌దళ్ అధ్యక్షులు రమేష్, సలహాదారు బర్క సాయిలు, కురుమ సంఘం యూత్ అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, కుర్వ మల్లేష్, చిన్నయ్య, నర్సింలు, హరీష్, శ్రీశైలం తదితర కురుమ సంఘం నాయకులు, ఉప సర్పంచులు, సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అంజనగిరి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 (ప్రజాదర్బార్)అంజనగిరి పంపు హౌస్ నిర్మాణ పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నార్లాపూర్ గ్రామ శివారులోని అంజనగిరి రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ పంప్‌హౌస్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పంప్‌హౌస్ నిర్మాణం, పంపుల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, మోటార్లు, నీటిని ఎత్తిపోసే వ్యవస్థ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంజనగిరి రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు మొత్తం ఆరు పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇందులో నాలుగు పంపుల పనులు తుది దశకు చేరుకున్నాయని, ఈ నెల 7వ తేదీన డ్రై రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. డ్రై రన్ విజయవంతమైన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు నీటిని విడుదల చేసిన వెంటనే వెట్ రన్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఒక్కో పంపు 1.7 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తూ 9,000 క్యూబిక్ మీటర్ల నీటిని ఎత్తిపోసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

# హాస్టల్ కోసం విద్యార్థుల పోరుబాట

చేవెళ్ల, సెప్టెంబరు 01(ప్రజాదర్బార్): చేవెళ్లలో విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం ఏళ్ల తరబడి జాప్యం కావడంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం ఆందోళన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరును నిరసించారు. 'విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు.. వెంటనే హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి' అంటూ నినాదాలు చేశారు. 2018లోనే ఎస్సీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ ఆరోపించారు. ఏళ్లు గడుస్తున్నా ఒక్క ఇటుక కూడా పడలేదని మండిపడ్డారు. వసతి సౌకర్యం లేక విద్యార్థులు అద్దె ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, ఎస్సీ విద్యార్థులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. హాస్టల్ నిర్మాణంపై పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని నాయకులు ఆరోపించారు. విద్యార్థుల సమస్యపై ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కోరారు. డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. రోడ్డు దిగ్బంధాలు, భారీ నిరసనలు నిర్వహించడంతో పాటు అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, విద్యార్థి నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలనలో సంక్షేమానికి పెద్దపీట

దుమ్ముగూడెం/01 సెప్టెంబర్ 2026/ప్రజా దర్బార్: రేవంత్ రెడ్డి 1000 రోజుల ప్రజా పాలనలో ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని, రైతుల నుంచి మహిళల వరకు, పేదల నుంచి యువత వరకు ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందజేస్తూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ అన్నారు. మంగళవారం లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా కార్యదర్శులు లంక అబ్బులు, శీరపు కోఆర్డినేటర్ కనుబుద్ది దేవా, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, మోత్కూరి శ్రీకాంత్,సర్పంచ్ లు కంగాల వెంకటేష్, పోడియం సుబ్బారావు,ఉప సర్పంచ్ వాగే శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టుపల్లి నటరాజ స్వామి,మట్టా శివాజీ, పూజారి సూర్యచంద్రరావు, గడ్డం బాలాజీ డింగి సందీప్ రెడ్డి లంకా శివకుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్,

# మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు,పాన్ షాపు, కిరాణా దుకాణాల నిర్వాహకులకు కీసర పోలీసుల అవగాహన.

కీసర,సెప్టెంబర్ 1, ప్రజా దర్బార్:పాన్ షాపులు, కిరాణా దుకాణాల నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ,వ్యాపారాలు నిర్వహించాలని కీసర సీఐ ఆర్కేపల్లి ఆంజనేయులు సూచించారు. మంగళవారం కీసర పోలీస్ స్టేషన్‌లో పాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు పొగాకు, సిగరెట్లు, ఇతర నిషేధిత ఉత్పత్తులను విక్రయించరాదని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే చట్టవిరుద్ధమైన, నిషేధిత ఉత్పత్తుల విక్రయాలకు దూరంగా ఉండాలని సూచించారు.దుకాణాల పరిసరాల్లో మాదకద్రవ్యాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం కల్పించరాదని పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘించి మైనర్లకు నిషేధిత వస్తువులు విక్రయించినా, అక్రమ లేదా నిషేధిత ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతను మాదకద్రవ్యాలు, పొగాకు, ఇతర హానికర పదార్థాలకు దూరంగా ఉంచేందుకు దుకాణాల యజమానులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కీసర పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులుతో పాటు పోలీసు సిబ్బంది,పాన్ షాపులు,కిరాణా దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.





# మై భారత్ వాలంటీర్‌గా మేడుదుల మమన్ యాదవ్ ఎన్నిక

ములుగు,ఆగస్టు (ప్రజాదర్బార్):ములుగు జిల్లా, ములుగు మండలం కాసిందేవిపేట గ్రామానికి చెందిన మేడుదుల మమన్ యాదవ్ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలో నేషనల్ యూత్ వాలంటీర్‌గా ఎన్నికయ్యారు.యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం,ప్రభుత్వ యువజన కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో నేషనల్ యూత్ వాలంటీర్‌గా మమన్ మేడుదుల సేవలందించనున్నారు.ఈ సందర్భంగా మమన్ మేడుదుల మాట్లాడుతూ, కేంద్ర యువజన వ్యవహారాలు ఒ క్రీడల మంత్రిత్వ శాఖలో నేషనల్ యూత్ వాలంటీర్‌గా సేవ చేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ ములుగు జిల్లా యువత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు స్వచ్ఛత,పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య అవగాహన, యువజన అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసేలా కృషి చేస్తానని తెలిపారు.కాసిందేవిపేట గ్రామం నుంచి నేషనల్ యూత్ వాలంటీర్‌గా ఎన్నిక కావడం గ్రామానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలుస్తానని మమన్ మేడుదుల పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాసిందేవిపేట గ్రామస్తులు, యువత, స్నేహితులు, శ్రేయోభిలాషులు మమన్ మేడుదులను అభినందించారు.



# జాతీయ రహదారి పరిసరాలు పరిశుభ్రంగా సుందరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

## -- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ -- జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి వెంట చేపడుతున్న పరిశుభ్రత పనులను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మహబూబునగర్, సెప్టెంబర్ 1,(ప్రజాదర్బార్): జాతీయ రహదారి పరిసరాలు పరిశుభ్రంగా సుందరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి వెంట చేపడుతున్న పరిశుభ్రత పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. జాతీయ రహదారి వెంట కొనసాగుతున్న శుభ్రత పనులతో పాటు రహదారి మధ్య మీడియన్ లో మొక్కల పెంపకం బారికేడింగ్ గడ్డి పిచ్చి మొక్కల తొలగింపు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు.అనంతరం పనుల పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాతీయ రహదారి వెంట కొనసాగుతున్న పరిశుభ్రత పనులతో పాటు రహదారి మధ్య మీడియంలో మొక్కల పెంపకం, భారీ కేడింగ్, గడ్డి, పిచ్చిముక్కల తొలగింపు, పరిసరాల పరిశుభ్రత పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.



# పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలి :టి పి యు ఎస్




ములుగు, సెప్టెంబర్ 01(ప్రజాదర్బార్): జె ఏ సి తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టి పి యు ఎస్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. కొత్త పెన్షన్ విధానం సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ఆరు నెలల్లో నిలబెట్టుకోవాలని తపస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె రవీందర్ పాల్గొనగా, సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఐక్యంగా పాల్గొన్నారు.

# భారతీయుల అవసరాలకు అనుగుణంగా ‘లగ్జూరియం’ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా దర్బార్) : భారతీయ కుటుంబాల ఆహార నిల్వ అవసరాలకు అనుగుణంగా ‘లగ్జూరియం’ పేరుతో ప్రీమియం 4-డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసినట్లు వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 654 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఈ రిఫ్రిజిరేటర్‌లో 360 డిగ్రీ ట్రిపుల్ కూలింగ్ టెక్నాలజీ, మూడు స్వతంత్ర కూలింగ్ సిస్టమ్స్, 30 నిమిషాల్లో కన్వర్ట్ అయ్యే కన్వర్టిబుల్ విభాగం, 100కుపైగా స్టోరేజ్ మోడ్‌లు, జీరో-బెండింగ్ క్రిస్పర్ డ్రాయర్లు వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. 3-స్టార్ బీఈఈ రేటింగ్‌తో లభిస్తుందని తెలిపారు. డ్యుయో నాయిర్, నీరో క్వార్ట్జ్, డార్క్ క్వాంటమ్, రోడియమ్ స్టీల్, కాస్మోస్ బ్లాక్ ఫినిష్‌లలో లభించే ఈ శ్రేణిలో అబ్సిడియన్ ఇంటీరియర్స్, క్వాడ్ థియేటర్ లైటింగ్, మెటల్ కూలింగ్, బెవరేజ్ ర్యాక్, ఐకేర్ ఎక్స్‌పర్ట్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.



# రైతుల సమక్షంలోనే కొలతలు నిర్వహించాలి

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలో భూ సమస్యలకు శాశ్వతపరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూముల రీ సర్వే పనులను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అదనపు కలెక్టర్ బి చెన్నయ్య, ఆర్డిఓ బన్సీలాల్ లతో కలిసి కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించి, అధికారులను సంబంధి భూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా కొలిచి, సంబంధిత వివరాలను పక్కాగా డిజిటలైజ్ చేయాలని, రీ సర్వే ప్రక్రియతో పాటు ప్రతి గ్రామానికి సంబంధించిన డిజిటల్ మ్యాపులను కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూముల హద్దులు, విస్తీర్ణం విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా అత్యంత జాగ్రత్తగా కొలతలు చేపట్టాలని, ముఖ్యంగా రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మొలచింతలపల్లి గ్రామంలో ప్రస్తుతం 41,954 ఎకరాల 16 గుంటల భూమి విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రీ సర్వే ద్వారా భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను పక్కాగా నమోదు చేసి డిజిటల్ రి కార్డులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఏడీ గిరిధర్, తహసీల్దార్ మాధవి, సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీజేపీ కార్యాలయాలు, నాయకులపై దాడులు కరెక్ట్ కాదు..

ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్1నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై దాడి చేసి, ఇంట్లోని టీవీ, ఫ్రిజ్ తదితర వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై దాడి చేసి గాయపరిచిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అని, ఇది కరెక్ట్ కాదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.దాడులపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి పాయల్ శంకర్ కోరారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలు సహజమేనని, అయితే రాజకీయ ప్రత్యర్థుల కార్యాలయాలపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, వ్యక్తులపై దాడులకు పాల్పడటం, మహనీయుల చిత్రాలను అవమానించడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయం, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు.

# ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - వైఫల్యాలు తెలిపేందుకే నిరసన కార్యక్రమాలు - హామీలు అమలయ్యేంతవరకు పోరాటం ఉధృతం - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(ప్రజాదర్బార్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియజేయడానికి బిఆర్ఎస్ పార్టీ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణరావు (బాబు) అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల హామీలను అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.( పజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపేందుకే ఈ నెల 2వ తేదీ నుండి 8 వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. 2న ములుగు జిల్లా కేంద్రంలో నిరసన, 3వ తేదీన గోవిందరావుపేట మండల కేంద్రంలో రైతులతో ర్యాలీ, నాలుగు న ఎటునాగారం మండల కేంద్రంలో పెన్షన్ల మంజూరు కై వంట వార్పు కార్యక్రమం, 5 తేదీన విద్యార్థులు నిరుద్యోగులతో ర్యాలీ, 6వ తేదీన వెంకటాపూర్ మండల కేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్య పనులపై నిరసన, 7న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాలు అందజేత, 8వ తేదీన అన్ని మండల కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 70 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత ముఖ్యమంత్రిగా నిలిచిపోనున్నారని, ఆయన బూతుపిత, మోసపు పీత గా పేరు తెచ్చుకుంటున్నారని అన్నారు. మంత్రి సీతక్క 10 సంవత్సరాల పాటు శాసన సభ్యురాలుగా గత మూడు సంవత్సరాల కాలంగా రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నప్పటికీ జిల్లాలోని సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని, గిరిజనులకు ఇండ్లు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎల్ నినో లాంటి పరిస్థితులు వచ్చే అవకాశం ఉందనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ములుగు ప్రాంతానికి తరలించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ములుగు ను జిల్లాగా, ఏటూర్ నాగారం మండల కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా, మల్లంపల్లి మండల కేంద్రంగా ప్రకటించారని, ములుగు ప్రాంతానికి గిరిజన యూనివర్సిటీ మంజూరు విషయంలో రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడంలో కేసీఆర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫ్యాక్టరీ కోసం నిరుపేద రైతుల భూములు తీసుకొని నష్టపరిహారం అందించడంలో మంత్రి సీతక్క విఫలమయ్యారని, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసే విషయంలో మంత్రి పట్టించుకోవడంలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని లక్ష్మణరావు అన్నారు. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, వినయ్ కుమార్, రమేష్ రెడ్డి, కోకిల మహేష్, శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

## ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజనతో స్వయం ఉపాధికి చేయూత: మంత్రి శ్రీధర్‌బాబు



మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్, సెప్టెంబర్ 01(ప్రజా దర్బార్): మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడేందుకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతగానోదోహద పడుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలో పథకం కింద 225 మంది మైనారిటీ మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. మహిళలను ఆర్థికంగా స్వతంత్రులుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనతో స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే తుర్క కాశీ ముస్లిం వర్గానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు రూ.60 వేల విలువైన జనరేటర్లు, టూల్ కిట్లు పంపిణీ చేశారు. మైనారిటీల జీవనోపాధి కోసం మోపెడ్లు, మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, విద్యాభివృద్ధి, స్మార్ట్ రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు, జనరేటర్లు, టూల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజుబుద్దీన్, మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రోజుల్లో ఎస్టీ సెల్ పూర్తి కమిటీ నియామకం

## - డి సి సి అధ్యక్షుడు పైడాకకుల అశోక్



ములుగు, సెప్టెంబర్ 01(ప్రజాదర్బార్): రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు, రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా ఎస్టీ సెల్ కమిటీ ఇంచార్జి హనుమంతు నాయక్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నియామకానికి మంత్రి సీతక్క నియోజకవర్గ ఇంచార్జిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడే వారు ఎవరైనా అధ్యక్ష పదవికి, ఇతర పదవులకు అర్హులేనని స్పష్టం చేశారు. రానున్న 10 రోజుల్లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ పూర్తి కమిటీని ఏర్పాటు చేసి ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్,జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్,కాంగ్రెస్ పార్టీ మత్స్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,జిల్లా సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



రాజాపూర్, 01 సెప్టెంబర్ (ప్రజాదర్బార్) : రాజాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్ ను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్ లోని వసతులు, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మరుగుదొడ్లు, తాగునీరు, వంటగది పరిసరాలను ఆయన పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను, వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ తనిఖీలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ రామకృష్ణ, ఎంపీఓ పుష్ప, ఏపీవో భారతి, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల 'అడుగులకు' ప్రభుత్వ కానుక

# కొల్లూరు జడ్పీహెచ్ఎస్‌లో ఉచిత బూట్ల పంపిణీ కార్యక్రమం



నవాబుపేట, సెప్టెంబర్ 1 (ప్రజా దర్బార్): నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బూట్లను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ సేవియా నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తులసీరామ్ నాయక్, వాసు యాదవ్, చందర్ నాయక్, ఖాజా మైనుద్దీన్, లంబ వెంకటయ్య, గోవర్ధన్ రెడ్డి, నరేష్, సత్యనారాయణ గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ పథకం ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమము

కాళేశ్వరం, సెప్టెంబర్ 01, ప్రజాదర్బార్:మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాళేశ్వరం రైతువేదిక యందు మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న 'వ్యవసాయ విస్తరణ సబ్–మిషన్' కింద 'రాష్ట్ర విస్తరణ కార్యక్రమాలకు మద్దతు (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ)' పథకంలో భాగంగా 'పూర్వ జ్ఞాన గుర్తింపు' నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. 'పూర్వ జ్ఞాన గుర్తింపు' అనేది రైతులు తమ అనుభవం ద్వారా సంపాదించిన సంప్రదాయ మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అధికారికంగా గుర్తించి, వాటిని మరింత మెరుగుపరిచే ఒక ప్రత్యేక శిక్షణా విధానం. ఇందులో నేల తయారీ, విత్తన శుద్ధి, విత్తడం, ఎరువుల యాజమాన్యం, పురుగుల నివారణ, యంత్రాల వినియోగం, నీటిపారుదల, కోతలు మరియు మార్కెటింగ్ వంటి ప్రతి వ్యవసాయ పనికి నైపుణ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం, రైతులు తమ సాంప్రదాయ పరిజ్ఞానంతో వీటిని నిర్వహిస్తున్నప్పటికీ, ఆధునిక సాంకేతికతలతో వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి 'పూర్వ జ్ఞాన గుర్తింపు' తోడ్పడుతుంది. రైతులకు అవసరమైన జ్ఞానాన్ని, సాంకేతికతను, నైపుణ్యాలను మరియు మార్కెట్ సమాచారాన్ని అందించి, సాగు ద్వారా పొందే నికర ఆదాయాన్ని సుస్థిరంగా పెంచడం పై అవగాహన కల్పిస్తూ రసాయనాలు లేని (ప్రకృతి సేద్యం) సహజసిద్ధమైన సాగు పద్ధతులను ప్రోత్సహించడం, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలు మరియు సాంకేతికతలను పాటించడం, సాంప్రదాయ పంటల స్థానంలో లాభదాయకమైన మరియు ప్రత్యామ్నాయ పంటలను వేయడం, సకాలంలో చీడపీడల వ్యాప్తిని పసిగట్టి యాజమాన్య పద్ధతులు చేపట్టడం, నేల స్వభావం ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగాన్ని పెంపొందించడం, సాగులో డిజిటల్ సాంకేతికతలు,

# ఎస్ఐఆర్ వెరిఫికేషన్‌పై అవగాహన సదస్సు

## గ్రామస్తులకు వివరించిన తహసీల్దార్ శేఖర్



అడ్డాకుల, సెప్టెంబర్ 1 (ప్రజా దర్బార్ ,) ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) వెరిఫికేషన్ ప్రక్రియపై అడ్డాకుల మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శేఖర్, ఉప తహసీల్దార్ ఖలీదు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ా×= ప్రక్రియ, ఓటరు జాబితా పరిశీలన, అవసరమైన ధ్రువపత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత ఎస్ఐఆర్ -2002 ఓటరు జాబితాతో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ --2026 ఓటరు జాబితాను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పరిశీలించాలని సూచించారు. ఓటర్లందరూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. 01-07-1987కు ముందు జన్మించిన వారు ఒక ధ్రువపత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, 01-07-1987 నుంచి 02-12-2004 మధ్య జన్మించిన వారు రెండు ధ్రువపత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఓటర్ కార్డును సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. 02-12-2004 తర్వాత జన్మించిన వారు మూడు ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల్లో ఎవరైనా విదేశీయులైతే వారి పాస్‌పోర్ట్ ఫొటో, వీసా తదితర పత్రాలను జత చేయాలని సూచించారు. అవసరమైన పత్రాల్లో జనన ధ్రువపత్రం, పాస్‌పోర్ట్, పదో తరగతి సర్టిఫికెట్, ప్రభుత్వ/పబ్లిక్ సెక్టార్ సంస్థల గుర్తింపు కార్డులు, ప్రభుత్వ/బ్యాంకు/ఎల్ఐసీ/పోస్టాఫీస్ రికార్డులు, శాశ్వత నివాస ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ప్రభుత్వ భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు, కుటుంబ రిజిస్టర్ లేదా చీ=జ, అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ తదితర పత్రాలను పరిగణనలోకి తీసుకుంటారని అధికారులు తెలిపారు.ఓటర్లు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత దీూాలను సంప్రదించి ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ శేఖర్, ఉప తహసీల్దార్ ఖలీదు సూచించారు. ఈ కార్యక్రమంలోని తాసిల్దార్ శేఖర్, ఉప తాసిల్దార్ ఖలీదు సీనియర్ అసిస్టెంట్ కృష్ణ,సర్పంచ్ దశరథ రెడ్డి, , బి ఓ ఎల్, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉత్తరాఖండ్ పాత్రికేయ బృందం హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 1, 2026: తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల క్షేత్రస్థాయి సందర్శన, హైదరాబాద్ నగర సుసంపన్న వారసత్వ అనుభూతి లక్ష్యంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర పాత్రికేయుల బృందం ఆగస్టు 31న నగరానికి చేరుకుంది. ఈ మేరకు డెహ్రాడూన్ పత్రికా సమాచార సంస్థ (పీఐబీ) అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ సుంద్రియాల్ నేతృత్వాన 15 మంది సభ్యుల పాత్రికేయ బృందం సెప్టెంబరు 4 వరకూ వివిధ ప్రాంతాలను సందర్శిస్తుంది. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజున హైదరాబాద్‌లోని 'పీఐబీ' కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ మానస్ కృష్ణకాంత్ సహా ఇతర అధికారులతో ఈ బృందం సమావేశమైంది. తెలంగాణలో పరిణామాత్మక మీడియా రంగం గురించి, కేంద్ర ప్రభుత్వ విధానాలు–ప్రధాన పథకాలు, కార్యక్రమాలపై సమాచార ప్రదానం దిశగా పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) చేపట్టిన విస్తృత సమాచార–ప్రచార కార్యక్రమాల గురించి శ్రీమతి శృతి పాటిల్ ఈ సందర్భంగా వారికి వివరించారు. ప్రగతి ప్రధాన వార్తా కథనాల నివేదన సౌలభ్యం దిశగా పీఐబీ నిర్వహించే కార్యక్రమాలు, పర్యటనలలో పాత్రికేయుల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని ఆమె ప్రస్ఫుటం చేశారు. తదనుగుణంగా హైదరాబాద్ పర్యటన అనుభవాలను ఉత్తరాఖండ్ ప్రజలతో విశదంగా పంచుకోవాలని ఆమె కోరారు. అలాగే, ఆ రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణపై అవగాహన పెంచడంలో తమ వంతు పాత్ర



పోషించాల్సిందిగా సూచించారు. అనంతరం కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ పరిధిలోని 'ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్' (ఇన్‌కాయిస్)ను ఈ బృదం సందర్శించింది. సముద్ర పరిస్థితుల పర్యవేక్షణ, సునామీపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, అంచనాలు, హెచ్చరికల జారీ సహా సముద్ర సమాచార సేవలలో భారత సామర్థ్యాన్ని ఇక్కడి అధికారులు పాత్రికేయులకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సహా కార్మిక–ఉపాధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక 'ఈఎస్ఐసీ' ఆసుపత్రిని కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శించనుంది. తద్వారా పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య చర్యలు, ఉద్యోగులకు జాతీయ బీమా పథకం కింద లభించే ఆరోగ్య సంరక్షణ సేవలపై వారికి సంపూర్ణ అవగాహన కలుగుతుంది. కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గల తెలంగాణ చేనేత–చేతివృత్తుల సంబంధిత ప్రదర్శనను ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది. రాష్ట్రంలోని సంప్రదాయ చేతివృత్తులకు, కళాకారులకు చేయూతనివ్వడంలో ఈ రంగం పోషిస్తున్న పాత్రపై అవగాహనకు ఈ సందర్శన తోడ్పడుతుంది. దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నగర సుసంపన్న సాంస్కృతిక–చారిత్రక వారసత్వంపై ప్రత్యక్ష అనుభూతి దిశగా సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, లాడ్ బజార్ తదితర చారిత్రక ప్రదేశాలను కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది.
కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థలు, కీలక సాంస్కృతిక ప్రదేశాల సందర్శనతో కూడిన ఈ పర్యటన సెప్టెంబరు 4 వరకూ కొనసాగుతుంది.

# అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



మహాబూబునగర్ అర్బన్, సెప్టెంబర్ 1 (ప్రజాదర్బార్): అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యన్నమ్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరై సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుణాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మరియు నరసింహారెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తో పాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

# గొడవలు వద్దు.. కేసులు వద్దు.. ప్రశాంతంగా జీవించండి

## రైతులకు చట్టాలపై అవగాహన కల్పించిన జిల్లా జడ్జి సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా

అడ్డాకుల, సెప్టెంబర్ 1, ప్రజాదర్బార్: అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదికలో, మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో మంగళవారం రైతులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి లోకైక్ పాల్గొని వివిధ చట్టాలు, సంబంధిత సెక్షన్లపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ..సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా రైతులు పరస్పరం గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, కేసులు నమోదు అయ్యే పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ






అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించవచ్చని జిల్లా జడ్జిసీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరాతెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ శేఖర్, ఉప తాసిల్దార్ ఖలీదు , సర్పంచ్ దశరథ్ రెడ్డి, ఎస్సై మురళి,సంబంధిత అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ నోటీసులపై అభ్యంతరం గడువు పెంచాలని తహసీల్దార్‌కు వినతి

మునిపల్లి, సెప్టెంబరు 01, ( ప్రజాదర్బార్ ) ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటర్లకు జారీ చేసిన నోటీసుల్లో తప్పులు ఉన్నాయని, వాటిని సరిచేసి సమాధానం ఇచ్చేందుకు గడువు పెంచాలని కోరుతూ సిపిఎం పార్టీల నాయకులు మంగళవారం మునిపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని 41 పోలింగ్ బూత్‌ల పరిధిలో 34,232 మంది ఓటర్లు ఉండగా.. 8,503 మందికి ఎస్ ఐ ఆర్ కింద నోటీసులు జారీ చేసినట్లు నాయకులు తెలిపారు. అయితే నోటీసుల్లో ఓటర్లకు సంబంధం లేని వివరాలు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీల్లో పొరపాట్లు ఉన్నాయని, సరైన వివరాలు ఉన్న వారికి సైతం నోటీసులు ఇవ్వడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆక్షేపించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. నోటీసుల్లోని తప్పులను వెంటనే సరిచేయడంతోపాటు, ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలు సమకూర్చుకుని సమాధానం ఇచ్చేందుకు గడువు పొడిగించాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అవసరమైన కులం, నివాస ధ్రువీకరణ పత్రాలను వెంటనే అందించాలని, విధుల్లో ఉన్న బి ఎల్ వో లు, సిబ్బందికి తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్‌గౌడ్, నగేష్, కాంగ్రెస్ నాయకుడు పరమేశ్వర్, మునిపల్లి మాజీ ఉపసర్పంచ్ సలావుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు భద్రప్ప, రాజేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్నా ఫిజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

కొండపాక (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 01: తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు సంబంధించిన దాదాపు 14,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉంది. ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా దీజ, ూ,ూ విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయి. కొందరు విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. మొత్తంగా ఈ ప్రభావం ఒక కోటి కుటుంబాలపై పడింది. ఇంతటి దుర్భర పరిస్థితిని దీజ, ూ,ూజ మరియు పేద విద్యార్థులు ఎదురుకుంటున్నారు. విద్యార్థుల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఈ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలనిప్రభుత్వం కళాశాలలో చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్ లు కాలేజీ యాజమాన్యం ఆపకుండా వెంటనే ఇచ్చేలా ఒక జిఓ ని విడుదల చేయాలిని కొండపాక మండల ఉప తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొండపాక మండల దీజ,ూజ,ూ జీూజ మండల అధ్యక్షులు శ్రీకాంత్ కొండపాక మండల కమిటీ సభ్యులు కొండపాక మండల వివిధ గ్రామల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత ఆరోగ్యం విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్-- మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) విద్యార్థుల భద్రత ఆరోగ్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ మధుసూదన నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హాస్టల్ సంక్షేమ అధికారులు గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాలు పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పారిశుధ్యం ఆరోగ్యం విద్య బోధన భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. వసతి గృహాలు పాఠశాలల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. చెత్త, పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి పాములు, విషపురుగులు సంచరించకుండా మందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి ఏ సమస్య తలెత్తిన వెంటనే స్పందించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు కేజీబీవీ లలో సుమారు 25 వేల మంది విద్యార్థులు ఉన్నారని వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధికారులు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించేలా వారానికి ఒకసారి మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్లిప్ టెస్ట్ లు, గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచాలని తెలిపారు. ఆంగ్ల భాష పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఆంగ్ల పాఠాలు ప్రారంభించేముందు పది నుంచి 15 నిమిషాల పాటు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించాలని సూచించారు. విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడే అవకాశాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, నెలకు ఒకసారి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని




ఆదేశించారు. బాలికల వసతి గృహాలలో పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులు 15 రోజులకు కనీసం ఒకసారి తమ పరిధిలోని వసతి గృహాలు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో బస చేసి పరిస్థితులను పరిశీలించాలని అదనపుట కలెక్టర్ కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును అధికారులపై నమ్మకంతో అప్పగిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి సునీత, బిసి సంక్షేమ అభివృద్ధి సంస్థ అధికారి విష్ణునందన్, జి సి డి ఓ ఆసరా ఖాదిరి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిశు మరణాలను తగ్గించి ఆరోగ్యకరమైన బాల్యమును అందించుటకు అన్ని చర్యలు చేపట్టాలి

## - చిన్నపిల్లలలో ప్రాణాంతక వ్యాధుల నివారణతో పాటు శిశు మరణాల ను తగ్గించి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించేందుకు పిల్లలకు పుట్టినప్పటినుంచి పదహారేళ్ల వరకు టీకాలు తప్పనిసరి- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు- నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ




(ప్రజాదర్బార్ /నవాబుపేట/ మహబూబునగర్) చిన్నపిల్లలలో ప్రాణాంతక వ్యాధుల నివారణ దీని ద్వారా శిశు మరణాలను తగ్గించి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించేందుకు పిల్లలకు పుట్టినప్పటినుంచి 16 ఏళ్ల వయసు వరకు నిర్దేశించిన సమయాలలో టీకాలు 100 శాతం ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. అయితే ఈ విషయంలో చిన్న పిల్లల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు శారీరక శ్రమ లేకపోవడం పొగాకు డ్రగ్స్ మొదలగు వ్యసనాల వలన అధిక రక్తపోటు మధుమేహం ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ లు 30 సంవత్సరాల పైబడిన వారికి ఎక్కువగా వస్తున్నాయి కావున ముందుగానే పరీక్షించి చికిత్స పొందే విధంగా అందరూ కలిసి పని చేయాలని ఆదేశించారు సీజనల్ వ్యాధుల నివారణకై పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ను ఫార్మసీని వ్యాక్సిన్ నిల్వలను రికార్డులను పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణోత్సవాలు పెంచాలని వైద్యాధికారులను సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్లు హనుమంతు నరసింహ డిపిఓ సీతారాం గౌడ్ ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం

రాజాపూర్ 01 సెప్టెంబర్ (ప్రజా దర్బార్): రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన భీమయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన భీమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కాలు విరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న దోనూరు ఆంజనేయులును పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, రమేష్ నాయక్, మహిపాల్ రెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకటేష్ మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

